స్విమ్స్‌లో ప్రతిరోజూ ఆంకాలజీ ఓపీ

తిరుపతి సిటీ : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్‌లో ఇకపై ప్రతిరోజూ ఆంకాలజీ (క్యాన్సర్) వైద్య సేవలు నిర్వహించబడతాయని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. రామ్ తెలియజేశారు. రోజురోజుకు పెరుగుతున్న క్యాన్సర్ రోగులకు అనుగుణంగా మెడికల్ అంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ,రేడియేషన్ ఆంకాలజీలి వైద్య సేవలు సోమవారం నుండి శనివారం వరకు శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ఆసుపత్రి నందు నిర్వహించబడుతుంది. ఉదయం 7:00 గంటల నుండి 11:00 గంటల వరకు ఓపి ఇవ్వబడుతుంది. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీవారి ఆలయ వీడియోను..

సామాజిక 'మాధ్యమాల్లో' ప్రచారం చేస్తే చర్యలు

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి ఆలయాన్ని డ్రోన్ కెమెరాతో చిత్రీకరించినట్టుగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపి రాబోవు రెండు, మూడు రోజులలోపు నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయం బయట టీటీడీ చైర్మన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, శ్రీవారి ఆలయం పైన ఎలాంటి విమానాలు, డ్రోన్లు తిరిగేందుకు అవకాశం లేదని, ఆగమ శాస్త్రాల ప్రకారం నిషేధించబడిందని తెలిపారు. ఇంతకుముందు కానీ, ఇటీవల కాలంలో కానీ ఇలాంటి సంఘటనలు జరగలేదన్నారు.తిరుమలలో కట్టుదిట్టమైన భద్రత మధ్య వున్న శ్రీవారి ఆలయాన్ని డ్రోన్ కెమెరాతో చిత్రీకరించడం సాధ్యం కాదన్నారు. హైదరాబాద్ కు చెందిన ఒక సంస్థ సోషల్ మీడియాలో ఈ వీడియోను ప్రసారం చేస్తోందని టిటిడి విజిలెన్స్ భద్రతాధికారులు గుర్తించినట్లు చెప్పారు. ఇప్పటికే ఆ సంస్థకు చెందిన వ్యక్తులను పోలీసులు

కస్టడీలోనికి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో డ్రోన్ ద్వారా చిత్రించారా లేక పాత ఫోటోలను మార్ఫింగ్ చేసి 3డి విధానంలోకి మార్చారా అనేది ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక ఆధారంగా తెలుస్తుందన్నారు. సదరు వీడియోను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపి, సమగ్ర విచారణ తరువాత స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. ఇందుకు కారకులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. రెండు, మూడు రోజుల్లో ఈ వీడియో పై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తామని చైర్మన్ వివరించారు.ఇన్స్టాగ్రామ్ లో ఉన్న వీడియో బ్లాక్ చేయడం కొసమెరుపు.

కిరణ్‌పై కేసు నమోదు

శ్రీవారి ఆలయంపై డ్రోన్ దృశ్యాల వ్యవహారంలో కిరణ్‌పై కేసు నమోదు చేశారు. ఐపిసి సెక్షన్ 447 కింద కేసు నమోదయ్యింది. డ్రోన్ కెమెరాతో శ్రీవారి ఆలయ దృశ్యాలు చిత్రీకరించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. గృహ శ్రీనివాసా, ఐకాన్ ఫ్యాక్ట్ అకౌంట్‌లో వీడియో పోస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఆలయ భద్రత ఉల్లంఘన, అసాంఘిక శక్తులకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరించినందుకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

పీహెచ్‌సీ వైద్యులను విచారించిన డీఎంఅండ్‌హెచ్వో

ప్రజాశక్తి-తొట్టంబేడు

వైద్య వత్తిని మరిచి మత్తులో జోగుతున్న తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులను జిల్లా వైద్య శాఖాధికారి శ్రీహరి విచారించారు. 'మత్తులో వైద్యులు చిత్తు' అనే శీర్షికన ప్రజాశక్తిలో శనివారం కథనం ప్రచురణమైన విషయం విదితమే. ఈ వార్తపై స్పందించిన డిఎంఅండ్ హెచ్ఓ శ్రీహరి హుటాహుటిన తొట్టంబేడు పీహెచ్సీకి చేరుకుని విచారణ చేపట్టారు. పీహెచ్సీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో పాటు ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల ఆ వైద్యులు ఎలా వ్యవహరించేవారో జిల్లా వైద్యాధికారి ఆరా తీశారు. అనంతరం సదరు వైద్యులను విచారించగా తాము చేసిన నేరాన్ని అంగీకరించినట్లు తెలిసింది. అనంతరం నివేదికను జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్లు డిఎంఅండ్ హెచ్ఓ శ్రీహరి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంబంధిత వైద్యాధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాగా సాక్షాత్తు డిఎంఅండ్ హెచ్ ఓ ఎదుట విచారణకు డాక్టర్ రమేష్ మత్తులోనే హాజరు కావడం గమనార్హం. దీంతో జిల్లా వైద్యాధికారి సదరు వైద్యుడిపై తీవ్రస్థాయిలో మండిపడినట్లు తెలిసింది.

మత్తులోనే విచారణకు హాజరైన డాక్టర్ రమేష్

భవిష్యత్‌లోనూ వర్చువల్‌గానే ప్రజాభిప్రాయసేకరణ

ఎపిఈఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మూడు రోజులపాటు ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి అధ్యక్షతన సభ్యులు పి. రాజగోపాల్ రెడ్డి, ఠాకూర్ రాంసింగ్ లతో కలిసి నిర్వహించిన బహిరంగ ప్రజాభిప్రాయసేకరణ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గహ, రాజకీయ, వ్యవసాయ, పారిశ్రామిక, వివిధ వర్గాలకు చెందిన వినియోగదారులుగాని, వారి ప్రతినిధులుగాని ఈ మూడు రోజులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సర్కిల్, డివిజన్ కార్యాలయాలతో పాటు వ్యక్తిగతంగా 71 మంది(శనివారం ఒక్కరోజే 39 మంది) ప్రజాభిప్రాయసేకరణకు వర్చువల్ గా హాజరై పలు అంశాలపై సూచనలను, అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియచేసారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నవారిలో కొంతమంది ఈ కార్యక్రమం భౌతికంగా నిర్వహిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా సుమారు 75 కేంద్రాల నుంచి వర్చువల్ గా నిర్వహించడం వలన మారుమూల గ్రామాల నుంచి సైతం వ్యయప్రయాసలు లేకుండా ఎక్కువమంది తమ సమీప సర్కిల్, డివిజన్ కార్యాలయాల నుంచి పాల్గొని వారి అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి అవకాశం

ఏర్పడిందన్నారు. అంతేకాకుండా సాంకేతిక సదుపాయం కలిగిన వినియోగదారులు వారి నివాసాలు / కార్యాలయాల నుంచే ప్రత్యక్షంగా మాట్లాడే సౌకర్యం కల్పించామన్నారు. వర్చువల్ విధానం ద్వారా నిర్వహించడం వలన ప్రతిఒక్కరు ప్రపంచ నలుమూలల నుంచి వీక్షించే అవకాశం ఉండడం వలన భవిష్యత్తులో కూడా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలోనే నిర్వహిస్తామని స్పష్టం చేసారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలపై మూడు విద్యుత్ పంపిణి సంస్థలకు చెందిన సిఎండిలు ప్రతి అభ్యంతరదారునికి వివరంగా సమాధానమిచ్చారని తెలిపారు. ఈ మూడు రోజులు జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో చాలా మంది కమిషన్ పరిధిలో ఉన్న అంశాలను, లేని అంశాలను కూడా ప్రస్తావించారని, కమిషన్ పరిధిలో లేని వాటిని సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకోమని సూచిస్తామని, కమిషన్ పరిధిలో ఉన్నవాటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు.

వారంలో గూడూరు ఫ్లైఓవర్ పనులు ప్రారంభం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి -గూడూరు

గూడూరులో ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఎట్టకేలకు మోక్షం లభించనుంది. వారంరోజుల్లో ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభిస్తారని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావు శుక్రవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు ఫ్లైఓవర్ పనులు ఎప్పుడో ప్రారంభించవలసి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో పనుకు ప్రారంభం కాలేదన్నారు. దీంతో కాంట్రాక్టర్లను పిలిపించి మాట్లాడితే వారు పలు సమస్యలను తమ దష్టికి తీసుకొచ్చారని చెప్పారు. కాంట్రాక్టర్ల సమస్యలను చీఫ్ ఇంజనీర్ దష్టికి తీసుకెళ్లామని, చీఫ్ ఇంజనీర్ మాధవి సుకన్య, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ వేణుగోపాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయభాస్కర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ లు కాంట్రాక్టర్లను పిలిపించి వారి సమస్యల పై సుదీర్ఘంగా చర్చించి వారి సమస్యలను పరిష్కరించడంతోపాటు కాంట్రాక్టర్ల సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లామన్నారు. కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత తన పై ఉండటంతో వారి సమస్యలను పరిష్కరించడంతో కాంట్రాక్టర్లు సంతప్తి చెంది ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టేందుకు ముందుకు రావడం హర్షణీయం అన్నారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

గుండాల కోనలో 'భారతీయుడు 2' షూటింగ్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కమల్‌హాసన్, కాజల్ అగర్వాల్ నటిస్తున్న భారతీయుడు 2 సినిమా షూటింగ్‌తో రామచంద్రాపురం మండలంలో సందడి నెలకొంది. రామచంద్రాపురం మండలంలోని పి వి పురం పంచాయతీ గుండాలకోన అడవి ప్రాంతంలో డైరెక్టర్ బి.శంకర్, ప్రొడ్యూసర్ లికా ఆధ్వర్యంలో భారతీయుడు 2 చిత్రం చిత్రీకరణ శనివారం పున్ణప్రారంభమయ్యింది. ఈ సినిమాలో హీరోగా కమల్‌హాసన్, హీరోయిన్ కాజల్ అగర్వాల్ నటిస్తున్నారు. భారతీయుడు 2 ఫైటింగ్ కొరకు గుండాల కోన అడవి ప్రాంతం పలు అందాలు ఉండడంతో గత రెండు నెలలుగా కమలహాసన్ కాజల్ అగర్వాల్ మీద అనేక సన్నివేశాలు చిత్రీకరించారు. శనివారం నుంచి పూర్వికుల జీవనశైలి విధానం కట్టుబాట్లను కళ్ళకు కట్టినట్లు చిత్రీకరించారు. ఆనాడు అమాయకులను ఇండ్లలో నుంచి చిన్నపిల్లలు మహిళలు పురుషులను తేడా లేకుండా తెల్ల దొరల అహంకారంతో దౌర్జన్యంగా ఇండ్లలో నుంచి బయటకు నెట్టి వేసే

దశ్యాలను చిత్రీకరించారు. ఇందులో పూర్వికులుగా చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నపిల్లలను, మహిళలను, పురుషులను ఎంపిక చేసి నటించేందుకు అవకాశం ఇవ్వడం గమనార్హం.

'గంగమ్మ' సినిమా తీస్తే 'కాంతారా'ను మించిపోతుంది : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈ సారి జరగనున్న తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరలో హైలెట్ గా గంగమ్మ తల్లి నాటక ప్రదర్శన జరగనుంది. గంగమ్మ తల్లి నాటకంతో పాటు శ్రీ పద్మావతి శ్రీనివాసుల కళ్యాణం, శ్రీ శివపార్వతుల కళ్యాణం, శ్రీ రామాంజనేయ యుద్ధం సహా పలు పౌరాణిక నాటకాలకు రిహార్సల్స్‌ను కళాకారులు ప్రారంభించారు. ఈ మేరకు పద్మావతి పురంలో నగర మేయర్ డాక్టర్ శిరీషతో కలసి పూజాది కార్యక్రమాలు చేపట్టి...అభినయ్ ఆర్ట్స్ కళాకారులను ప్రోత్సహించి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి అభినందించారు. ఇటీవల విజయం సాధించిన కాంతారా సినిమా స్క్రిప్ట్ కంటే తిరుపతి గంగమ్మ జాతరకే కంటెంట్ ఎక్కువగా వుంటుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎవరైనా ముందుకొచ్చి సినిమా చిత్రీకరిస్తే బిగ్ హిట్ అవుతుందన్నారు. తిరుపతి గంగమ్మ జాతర

ప్రాశస్త్యాన్ని మరింతగా విశ్వవ్యాప్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అభినయ ఆర్ట్స్ అధ్యక్షుడు మబ్బు సూర్యనారాయణ రెడ్డి, కార్యదర్శి బి.ఎన్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు నగిరిమడుగు విశ్వనాథరెడ్డి, ప్రముఖ సాహితి మేధావులు మేర్లపాక మురళి, శైల కుమార్, సాకం నాగరాజు, తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపి యాదవ్, ఈవో మునికష్ణ పాల్గొన్నారు.

భక్తుల్లో భగవంతుని చూడండి : జేఈవో

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులను భగవంతుడితో సమానంగా చూడాలని, వారితో గౌరవ మర్యాదలతో వ్యవహరించి మెరుగైన సేవలు అందించాలని టిటిడి జెఈవో సదా భార్గవి కార్పొరేషన్ ఉద్యోగులను కోరారు. టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస మ్యాన్ పవర్ కార్పొరేషన్ లో చేరిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు గుర్తింపు కార్డుల జారీని జెఈఓ ప్రారంభించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గహంలో శనివారం సాయంత్రం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన దాదాపు 30 మంది కార్పొరేషన్ ఉద్యోగులకు జెఈఓ చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు. జెఈఓ మాట్లాడుతూ టిటిడిలో వివిధ సొసైటీల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన వేతనం ఇతర సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అప్పటి ఈవో జవహర్ రెడ్డి, ప్రస్తుత ఈవో ఎవి.ధర్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో కార్పొరేషన్ ఉద్యోగులకు మేలు చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఆర్జిత సెలవులు వర్తింపచేశామని, ప్రమాదవశాత్తు ఉద్యోగి మరణిస్తే రూ.5 లక్షల ఇన్సూరెన్స్ కల్పించామని, గ్రాట్యూటీ చెల్లిస్తామని తెలియజేశారు. అదేవిధంగా గుర్తింపు కార్డుతో సుపథం మార్గం ద్వారా కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకునే అవకాశం కల్పించామని, రూ.20 చొప్పున నెలకు 10 లడ్డూలు సబ్సిడీపై పొందే అవకాశం ఇచ్చామని తెలియజేశారు. ఇటీవల వేతనాలు పెంచామన్నారు. నెలకు రూ.1000 అద్దెతో క్వార్టర్స్ కేటాయించామని, త్వరలో వీటికి మరమ్మతులు పూర్తి చేసి ఉద్యోగులకు

అందిస్తామని తెలియజేశారు. కార్పొరేషన్ సీఈఓ శేష శైలేంద్ర మాట్లాడుతూ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం టిటిడి యాజమాన్యం ఎంతో ఉన్నతంగా ఆలోచించి కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. టిటిడికి అవసరమైన అవుట్సోర్సింగ్ సిబ్బందిని ఇకపై కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేసి అందజేస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతినెలా ఒకటో తేదీలోపే ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో వేతనాల సొమ్ము జమ చేస్తున్నట్టు తెలిపారు. కార్పొరేషన్ ఉద్యోగులు క్రమశిక్షణతో నిజాయితీగా పనిచేసి సంస్థకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి పిఆర్ఓ డా. టి.రవి, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నవీన్ కుటుంబాన్ని టిటిడి ఆదుకోవాలి : సిఐటియు

తిరుపతి టౌన్ : తిరుమల మాధవ నిలయంలో లాకర్‌బాయిగా నవీన్ కాంట్రాక్టు కార్మికుడుగా పనిచేస్తున్నాడని, శుక్రవారం రాత్రి విధి నిర్వహణలో ఉన్నపుడు వాంతులు కావడంతో తోటి కార్మికులు అశ్వనీ ఆస్పత్రిలో చేర్చారని, మాధవ నిలయంలో నిద్రలోనే మృతిచెందాడని సిఐటియు నాయకులు టి.సుబ్రమణ్యం పేర్కొన్నారు. నవీన్ కుటుంబానికి ఐదు లక్షలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. టిటిడిలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న క్రమంలో అనేకమంది మృత్యువాత పడుతున్నారని, దీంతో వారి కుటుంబాలు వీధినపడ్డాయన్నారు. విధి నిర్వహణలో కార్మికులు చనిపోతే తమకేం సంబంధం లేదన్నట్లు టిటిడి వ్యవహరిస్తోందన్నారు. టిటిడి యాజమాన్యం స్పందించి ఏ కార్మికుడు విధి నిర్వహణలో మృతిచెందినా మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. నవీన్ కుటుంబంలో ఒకరికి టిటిడి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని కోరారు.

మహిళా సాధికారతలో పురుషులు భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి - క్యాంపస్

ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం, లింగ అసమానతలు పూర్తి గా నిర్మూలించి, సమసమాజ నిర్మాణం దాదాపు 300 సంవత్సరాలు పడుతుందని అభిప్రాయపడిన నేపథ్యంలో మహిళా విశ్వవిద్యాలయం లోని మహిళా అధ్యయన విభాగం కేంద్రం యువకులలో లింగ అసమానతలపై అవగాహన కల్పించే నిమిత్తమై "రోల్ ఆఫ్ బాయ్స్ ఇన్ జెండర్ ఈక్వాలిటీ" అనే అంశం పైన పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యయన విభాగాధిపతి డాక్టర్ నీరజ మాట్లాడుతూ మహిళా సాధికారతలో పురుషులు భాగస్వాములు కావాలని, మహిళల సమస్యల పట్ల పురుషులు అవగాహన ఏర్పరచుకుని, పరస్పర సహకారం అందించినప్పుడే త్వరితగతిన అసమానత నిర్మూలన జరుగుతుందని పేర్కొన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం మహిళలు అత్యధికంగా తమ భాగస్వామి చేతుల్లో భౌతికంగా లేదా లైంగికంగా హింసను ఎదుర్కొంటున్నారని చెబుతున్నాయని తెలిపారు. పురుషాధిక్యతను చాటుకోవడం కోసం మహిళల

గౌరవానికి భంగం కలిగించడం శోచనీయమని పేర్కొన్నారు. అందుకే ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు యువకుల ఆలోచన ధోరణిలో మార్పు తీసుకురావడానికి ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. జెండర్ స్టీరియోటైప్ ఆటిట్యూడ్స్ వలన కేవలం మహిళలే కాకుండా పురుషులు కూడా ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కోవలసి వస్తున్నందున ఈ విషపూరిత పితస్వామ్య భావజాలాన్ని విడనాడి సమసమాజ స్థాపన దిశగా స్త్రీ పురుషులు ఇరువురు కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలలోని విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రాధిక, మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్ ప్రీతి పాల్గొన్నారు.

వైసీపీకి ఆనం వీడ్కోలు చెప్పినట్లేనా..?

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

వైసీపీ రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. పార్టీలో ధిక్కార స్వరాలు పెరుగుతున్నాయి. అధిష్టానంపైనే ఎమ్మెల్యేలు నేరుగా విమర్శలు చేస్తున్నారు. కొందరైతే పార్టీ వీడేందుకూ సిద్ధమైనట్టు ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో అలాంటి నేతలకు చెక్ పెట్టే దిశగా అధిష్టానం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఆనం రామనారాయణ రెడ్డి విషయంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి తీవ్ర అసంతప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంపై ఆనం చేసిన విమర్శలకు జగన్ గట్టిగా బదులిచ్చారనే ప్రచారం జరుగుతోంది. దీనికి రుజువుగా నిలుస్తోంది ఓ మెసేజ్. ఇటీవల కొత్తగా వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకట్రామయ్య నుంచి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డికి ఓ మెసేజ్ వచ్చింది.

అందులో ఏం ఉందంటే... 'గడపగడపకు కార్యక్రమంలో ఇప్పటి వరకు మీరు అందించిన సహకారం మరువలేనిది, అందుకు ధన్యవాదాలు' అంటూ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డికి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామయ్య మేసేజ్ పంపించారు. అంటే ఇకపై ఆనం రామనారాయణ రెడ్డి గడప గడప కార్యక్రమాలకు రాకూడదని అర్థమా, లేకా ఆయన వచ్చినా అధికారులు ఆయనకు సహకరించబోరని అర్థమా అనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతం నెల్లూరు రాజకీయాల్లో ఇదే చర్చ నడుస్తోంది. మొదట వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్ చార్జ్ పదవి నుంచి తొలగించి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని నియమించింది అధిష్టానం. ఆ తరువాత ఎమ్మెల్యే ఆనంకు గన్ మెన్ల సంఖ్యను కుదించారు. ఇప్పుడు మున్సిపల్ కమిషనర్ ఆనం రామనారాయణరెడ్డికి పంపిన మేసేజ్ తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ మెసేజ్‌తో పరోక్షంగా ఆనంకు వైసీపీతో పూర్తిగా సంబంధాలు తెగిపోయినట్టయింది అనే టాక్ వినిపిస్తోంది. ఆ మెసేజ్ వైసీపీ నుంచి వచ్చిందా, లేక రామ్ కుమార్ రెడ్డి ఆదేశమా అనేది తేలాల్సి ఉంది. అయితే అధిష్టానం ఆదేశాలు లేకుండా ఎమ్మెల్యేను పార్టీ ఇంఛార్జ్ అలా అంటారా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే తాజా పరిణామాలపై ఆనం కూడా సీరియస్ గా ఉన్నారు. పార్టీలో ఇన్ని అవమానాలా..? ఇలా అయితే ఇక కొనసాగలేనని పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన స్పష్టం చేశారని తెలుస్తోంది. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన అతి త్వరలోనే ప్రెస్ మీట్ పెట్టి వైసీపీలో జరుగుతున్న అంశాలని వివరించి వైసీపీకి గుడ్ బై చెప్పడానికి రెడీ అవుతున్నారని తెలుస్తోంది. ఇప్పటికే దాదాపు ఆయన వైసీపీకి దూరం జరిగారు. పైగా వైసీపీ సైతం ఆనంని దూరం

పెడుతూ వచ్చింది. దీంతో ఆనం ఇంకా వైసీపీకి వీడ్కోలు చెప్పేయాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు

జంగావాండ్లపల్లి మాదిగపల్లెకు రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో మాదిగ వాడకు చెందిన కొంతమంది రోడ్డు పని చేస్తుండగా వారిపై అదే పంచాయతీకి చెందిన చినగేపల్లి అగ్రకులస్తులు కులం పేరుతో దూషించి వారిపై దాడికి చేసినందుకు అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జి వరదరాజుల మాదిగ డిమాండ్ చేశారు.దాడికి పాల్పడిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌మాదిగ, గురుశంకర్ ప్రసాద్ మాదిగ, ఆదినారాయణ మాదిగ పాల్గొన్నారు.

లోకకల్యాణం కోసం ప్రతినెలా హోమాలు

తిరుపతి సిటీ : లోకకల్యాణం కోసం శ్రీవారిని ప్రార్థిస్తూ ప్రతినెలా హోమాలు నిర్వహిస్తామని టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరాలయంలో ఈ నెల 16 నుంచి ఆరు రోజులపాటు జరిగిన విశ్వశాంతి హోమం శనివారం మహా పూర్ణాహుతితో ముగిసింది. ఈ కార్యక్రమంలో వైవి.సుబ్బారెడ్డి దంపతులు, జెఈవో వీరబ్రహ్మం దంపతులు పాల్గొన్నారు. తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో యాగాల నిర్వహణకు శాశ్వతంగా యాగశాల ఏర్పాటు చేయాలని, ఇకపై ప్రతినెలా అక్కడ యాగాలు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సివిఎస్‌వో శ్రీనరసింహ కిషోర్, ఐటి జిఎం సందీప్, డిప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ భూపతి పాల్గొన్నారు.

25న మాజీ సైనికుల సమస్యలకు పరిష్కార వేదిక

తిరుపతి సిటీ : మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించేందుకు మద్రాస్ రెజిమెంట్‌లో రికార్డు ఆఫీసు వెల్లింగ్టన్ నుంచి ఇద్దరు అధికారులు వస్తున్నారని, ఈనెల 25న వారి సమస్యలు వింటారని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఆర్.విజయశంకర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. చిత్తూరులోని గిరిమ్స్‌పేట కార్యాలయ ఆవరణలో క్యాంపు నిర్వహించనున్నారని పేర్కొన్నారు. మాజీ సైనికులకు సంబంధించిన పింఛన్, కుటుంబ సభ్యుల పేర్ల నమోదులో తప్పులు, చిరునామా మార్పు, ఇతర సమస్యలను పరిష్కరించనున్నారు.

గుండె మార్పిడి శస్త్ర చికిత్స చేసిన వైద్యబృందానికి అభినందనలు

తిరుపతి సిటీ : మొదటి గుండె మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన వైద్యబృందాన్ని జెఇఒ సదా భార్గవి అభినందించారు. శనివారం చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను జెఇఒ పరిశీలించారు. ఫిబ్రవరి నెలాఖరులోపు మొదటిదశ పనులు పూర్తి చేయాలని ఈఈ కృష్ణారెడ్డిని ఆదేశించారు. ఆస్పత్రి లోపల, వెలుపల పచ్చదనాన్ని పెంచాలని డిఎఫ్ఒ శ్రీనివాసును ఆదేశించారు. తల్లీబిడ్డ, తిరునామం, శంకుచక్రాల ఆకారంతో మొక్కలు పెంచాలని సూచించారు. ఇప్పటివరకూ వెయ్యికి పైగా గుండె శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించి ఎంతోమంది చిన్నారులకు కొత్త జీవితాన్ని అందించిన చిన్నపిల్లల ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ గణపతి నేతృత్వంలోని వైద్యుల బృందాన్ని ప్రశంసించారు. గుండె మార్పిడి చేయించుకున్న బాలుడు తనతో మాట్లాడాడని జెఇఒ తెలిపారు. వారం రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో బాలుడు ఉంటాడని తెలిపారు. జెఇఒ వెంట ఎస్ఇ వెంకటేశ్వర్లు, అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్‌కుమార్, డిఇ సరస్వతి పాల్గొన్నారు.

గ్రామాల్లో 'చింతా' జోడోయాత్ర

ప్రజాశక్తి - ఓజిలి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వీడాలని కేంద్ర మాజీ మంత్రి, సిడబ్ల్యుసి మెంబర్ డాక్టర్ చింతామోహన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పున్నెపల్లి, జోశీలవారికండ్రిగ గ్రామాల్లో జోడోయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాలు సామాన్యునికి అందని ద్రాక్షగా మారాయన్నారు. పేదలపై భారం మోపడం సరికాదన్నారు. కాంగ్రెస్ హయాంలో మండలంలో రూ.12 కోట్లతో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు గాడి వెంకటయ్య, నాయకులు గాడి తిలక్, ఎస్‌కె నాగూర్, ఎం.పెంచలయ్య, మురళి పాల్గొన్నారు.

గడప గడపకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి- దొరవారిసత్రం: ఉచ్చూరు పంచాయతీ పరిధిలోని తిమ్మనాయుడు కండ్రిగ, వడ్డిపాలెం, ఆర్మేని కండ్రిగ గ్రామాలలో శనివారం సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, సూళ్లూరుపేట చెంగాలమ్మ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పథకాలన్నీ అర్హులకే అందుతున్నాయా.. లేదా అన్న విషయంపై అర్హత కలిగిన ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ అభివృద్ధి పథకాలు తమకు అందుతున్నాయని ఎమ్మెల్యే సంజీవయ్యకు నీరాజనం పట్టారు. కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా భావనారుషి బ్రహ్మోత్సవం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక పద్మశాలి వీధిలో వెలసిన పద్మశాలి కులదైవం భద్రావతి సమేత భావన ఋషి వార్షిక బ్రహ్మోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల ఊరేగింపును స్థానిక పద్మశాలి పేటలో మేళతాళాలు, పండరి భజనల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో మాజీ ఆప్కో డైరెక్టర్ మిద్దెల హరి పాల్గొన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ తహశీల్దార్ పూల ముని కష్ణయ్య, జింకా మాణిక్యం, నాగ సుబ్రమణ్యం, నెలి వెంకటేశు, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తై అమావాస్య వేడుకలు

ప్రజాశక్తి - ఓజిలి : మండలంలోని బట్లకనుపూరు గ్రామంలో వెలసియున్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయంలో తై అమావాస్య సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ గున్నంరెడ్డి జయరాంరెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి, గున్నంసేవా ట్రస్ట్ ఛైర్మన్ గున్నంరెడ్డి మధుసూధన్ రెడ్డి, గుడ్ల వెంకట్ రెడ్డి, సర్పంచ్ ఉమామహేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీస్ ఎంట్రన్స్ పరీక్షలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి -గూడూరు: పోలీస్ ఎంట్రన్స్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి వెల్లడించారు. శనివారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. 22న జరిగే పోలీస్ ఎంట్రన్స్ పరీక్షల కోసం గూడూరు పట్టణంలో ఏడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు రాసేవారికి బస్టాండ్ రైల్వే స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రం వరకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో సీఐలు హజరత్ బాబు, వెంకటేశ్వరరావు, దశరథ రామారావు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలు పూర్తయ్యేనా..!

- కొన..సాగుతున్న భవనాల పనులు
- నాసిరకంగా నిర్మాణ పనులు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-బాలాయపల్లి: గ్రామ సచివాలయ వ్యవస్థతోనే మెరుగైన పాలన సాధ్యమని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, సచివాలయాలకు సొంత భవనాలు నిర్మించడంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. మండలం వ్యాప్తంగా 15 సచివాలయాలకు సొంత భవనాలు నిర్మించేందుకు చర్యలు చేపట్టింది. ఒక్కో భవనానికి సుమారు రూ.40 లక్షలను మంజూరు చేసింది. నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు, వైసిపి నాయకులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులను అర్ధాంతరంగా ఆపేశారు. సకాలంలో బిల్లులు మంజూరు కాకపోవడంతో నిర్మాణాలకు రుణాలు తెచ్చుకున్న డబ్బుకు వడ్డీ కట్టలేక గుత్తేదారులు అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. మండలంలోని గొట్టికాడు పంచాయతీకి ఇప్పటివరకు సచివాలయ స్థలం కేటాయించలేదు. మన్నూరు గ్రామ సచివాలయం పునాదులకే పరిమితంగా మారింది. అలిమిలి పంచాయతీలో సచివాలయం సైతం నిర్మాణాలు ఆగిపోయాయి. హస్తకావేరి గ్రామంలో స్లాబ్ వరకు పనులు చేసి నిలిపేశారు. ఇక కయ్యూరు గ్రామంలో బేస్‌మెంట్ వరకే పనులు అర్ధాంతరంగా ఉన్నాయి. నిండలి పంచాయతీలో స్లాబ్ పనులతో నిలిచిపోయాయి. పిగిలాం పంచాయతీలో సచివాలయం భవనం స్లాబ్ పనులతో ఆపేశారు. వెంగమాంబపురం గ్రామంలో స్లాబ్ వరకు పూర్తికావడంతో ఎక్కడ పనులు అక్కడే ఆగిపోవడం జరిగింది. మిగిలిన గ్రామాల్లో పునాది, గోడల స్థాయిలోనే పనులను ఆగాయి. అర్ధంతరంగా ఆగిపోయాయి. ఇప్పటికైనా ప్రభుత్వం బిల్లులు మంజూరు చేసి భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గ్రామీణులు కోరుతున్నారు.

పునాదులకే పరిమితం

మండలంలోని మన్నూరు, కయ్యూరు, అలిమిలి పంచాయతీ భవనాల నిర్మాణం చేపట్టేందుకు పునాదులు నిర్మించి వదిలేశారు. ఇక గొట్టికాడు గ్రామంలో ఇంతవరకు స్థలం అధికారులు చూపించిన దాఖలాలు లేవు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యంతో పనుల్లో నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేశారు. గుత్తేదారులు అధికారులతో కుమ్మక్కై చేయి తడపడంతో పనుల్లో నాణ్యత పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

నిర్మాణాల వేగవంతానికి కృషి

సచివాలయం బిల్లులు ప్రస్తుతం మంజూరవుతున్నాయి. ఇకపై పనులు వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. పనుల్లో నాణ్యతపై పరిశీలిస్తాం. త్వరలోనే అన్ని పంచాయతీలకు సచివాలయాలకు భవనాలు అందుబాటులోకి తీసుకొస్తాం.

- వినిల్ కుమార్, ఎంపీడీవో

ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ఈనెల 25న జరగనున్న జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ప్రతి పౌరుడూ ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన బైక్‌ర్యాలీని పాత మున్సిపల్ కార్యాలయం నుంచి జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ 2023 అనేది గత సంవత్సరం ఎవరైతే ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారో వాళ్ళందరికీ వెరిఫై చేసిన అనంతరం ప్రతి సంవత్సరం జనవరి 5 న ఓటరు జాబితా ప్రచురిస్తామని అన్నారు. కొత్తగా ఎవరైతే ఓటరుగా నమోదై ఉంటారో వారికి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు జనవరి 25వ తేదీన నేషనల్ ఓటర్స్ డే రోజున ఓటరు ఐడి కార్డులు అందజేస్తామని అన్నారు. ఈ అవగాహన ర్యాలీ, ఇతర కార్యక్రమాలు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క పౌరుడు ఓటరు గా నమోదు చేసుకోవాలని, ఎవరు మిగిలి పోకుండా అందరు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టే దిశలో స్వీప్ ప్రోగ్రాం చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చూసినా కూడా 18, 19 సంవత్సరాలు నిండిన యువత ఇంకనూ ఓటరుగా నమోదు కాని వారు ఉన్నారని, వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, అర్బన్ తహశీల్దార్ వెంకటరమణ, ఆర్ ఐ రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి అర్బన్ లేఔట్లపై సమీక్ష

తిరుపతి అర్బన్ లే అవుట్ లలో ఇళ్ల నిర్మాణాల కార్యక్రమం అర్హులైన లబ్ధిదారుల వివరాల మేరకు పురోగతి చేపట్టాలని కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం మధ్యాహ్నం కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత మునిసిపల్ ఇంజినీర్లు, డిప్యూటీ కమిషనర్ తిరుపతి మునిసిపాలిటీ, హౌసింగ్ అధికారులు, లే అవుట్ ఇంఛార్జి అధికారులు, టెక్నికల్ సిబ్బంది, సర్వేయర్లతో లేఔట్ లో నిర్మాణంలో వివిధ స్థాయిలలో ఉన్న ఇళ్ళ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించి పురోగతి సాధించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎం. కొత్తపల్లి, చిందేపల్లి, సూరప్పకాశం, కల్లూరు, జి పాలెం లే అవుట్ లలో ఉన్న మొత్తం స్థలం, వాటిలో ఇళ్ళ నిర్మాణానికి ఉపయోగిస్తున్న, పబ్లిక్ ఉపయోగానికి వినియోగించే స్థలం తదితర అంశాలపై సమీక్ష చేస్తూ మాట్లాడుతూ లేఔట్ లో ఉన్న స్థలం లో మరింతగా మెరుగైన రీతిలో పూర్తి అవగాహనతో ఇళ్ళ నిర్మాణాలలో పురోగతి సాధించాలని ఆదేశించారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి - తిరుపతి టౌన్/ సూళ్లూరుపేట: జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు సందర్భంగా తిరుపతి ట్రాఫిక్ పోలీస్ , రవాణా శాఖ. రోడ్డు సేఫ్టీ యన్ జి. ఓ. ల అద్వర్యం లో తిరుపతి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లకు, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని రామచంద్ర పుష్కరిణి ప్రాంగణం నందు తిరుపతి ట్రాఫిక్ డిఎస్పీ కాటమరాజు, తిరుపతి జిల్లా రవాణాశాఖ అధికారి సీతారామి రెడ్డి, రోడ్ సేఫ్టీ ఎన్.జి.ఓ జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటమరాజు మాట్లాడుతూ రోడ్డుభద్రత అందరి బాధ్యతని, యన్ జి ఓ లు సైతం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రచారం చేయాలన్నారు. యన్. జి.ఓ. తిరుపతి జిల్లా ప్రాంతీయ అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛందముగా రోడ్డు భద్రతా వారోత్సవాల ప్రచార సామగ్రి ద్వారానే ఈ సంవత్సరం "స్వచ్ఛత పక్వడా" అనే నినాదాలతో రోడ్డు భద్రతా వారోత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. తరువాత ట్రాఫిక్ సి.ఐ .భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఒక సంవత్సరకాలం లో ఒక లక్ష యాభై వేల మంది చనిపోతున్నారు, దీనిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా పరిగణనలోకి తీసుకుని రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ద్వారానే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు కుసుమ, శ్రీనివాసరావు, ట్రాఫిక్ పోలీస్ నుంచి షేక్ షావలి , సంజీవ కుమార్ , నరసింహ, బాలాజీ,విజయలక్ష్మి పాల్గొన్నారు.

సూళ్ళూరుపేటలోని గోకులక్రిష్ణ ఫార్మసీ కళాశాలలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ వారి ఆధ్వర్యం లో విద్యార్థులకు, డ్రైవర్స్ కు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గూడూరు ఆర్.టి.ఓ ఎస్.కే. ఆజాద్ జాకిర్, సూళ్లూరుపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.అనిల్ కుమార్, సూళ్లూరుపేట ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.డిపో మేనేజర్ ఎస్. మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి భద్రతా నియమాలను పాటించాలని, వేగం కన్నా జీవితం బహు విలువైనదని తెలిపారు. విద్యార్థులు, డ్రైవర్స్ చేత రహదారి భద్రతా ప్రతిజ్ఞను చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక శ్రీకాళహస్తి కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 11వ తేదీన జాతీయా లో కథల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి తెలిపారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో పలు శాఖల అధికారులతో న్యాయమూర్తి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ విజయవంతం పై సమాలోచించారు. కక్ష దారులు పెద్ద సంఖ్యలో లోక్ అదాలత్ కు హాజరయ్యేలా చూడాలని ఆయా శాఖల అధికారులను కోరారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నరేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి డిఎస్పి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: జాతీయ లోక్‌అదాలత్‌లో క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవచ్చని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర అన్నారు. శనివారం పుత్తూరు కోర్టు ఆవరణలో పోలీసులతో జడ్జి రాఘవేంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 11వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో క్రిమినల్ కేసులు పరిష్కారానికి పోలీస్ శాఖ అధికారులు కషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు భాస్కర్, వెంకట మోహన్, ఎస్సై రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

24న ఆక్రమణల హద్దులకు సర్వే ప్రారంభం

ప్రజాశక్తి-కోట: కోట పట్టణంలో ఆక్రమణలపై శనివారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం సర్వే బందంతో ఆర్డీవో కిరణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఇటీవల కోటలో అఖిలపక్ష సమావేశంలో కోట వ్యాపారస్తులు, పార్టీలకు చెందిన నాయకుల ఏకగ్రీవ ఆమోదంతో కోటలో ఆక్రమణలపై నోటీసులు అందుకున్న 15 రోజుల్లో స్వచ్ఛందంగా మార్కింగ్ ఇచ్చిన వరకు ఆక్రమణలు తొలగించాలన్నారు. ఈనెల 24, 25 రోజుల్లో సర్వే పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. పట్టణ వ్యాపారులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.

విద్యార్థులకు కళ్లద్దాల వితరణ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : బాలికా విద్యకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతోపాటు రాచపాళెంలోని స్వయం కషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ పలు విద్యా కార్యక్రమాలను చేపట్టడం హర్షణీయమని పుత్తూరు ఉప విద్యాశాఖాధికారి రఘురామయ్య అన్నారు. అరవింద్ కంటి ఆసుపత్రి, స్వయంకషి జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం పుత్తూరు బాలికల ఉన్నత పాఠశాలలో దష్టి లోపం ఉన్న 34 మందికి ఉచితంగా కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. ఎంఈవో తిరుమలరాజు, ప్రిన్సిపల్ రఘుపతి, నారాయణగూడ ఎంఈవో భారతి, స్వయంకషి సంస్థ కోశాధికారి వడమాలపేట ఎంఈవో విజయ్ కుమార్, సభ్యులు హరి ప్రసాద్, బాలికల కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డాక్టర్ నవీన్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు డాక్టర్ నవీన్ (45) అనారోగ్య కారణంగా చెన్నై అపోలో హాస్పిటల్ లో శుక్రవారం మృతి చెందారు. అకాల మతికి ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్స్, నర్సులు, సిబ్బంది సంతాపం తెలిపారు. పట్టణంలోని డాక్టర్ రవిరాజ్, వైద్యులు శ్రీనివాసులురెడ్డి, సుభాషిని, శ్రీధర్‌రాజు, హైమావతి, శ్రీనివాసులు, రాజశేఖర్, ప్రభావతి, నరసింహులు, వర్మ, జయలక్ష్మి, శ్రావణ్ కుమార్, లోకనాథం, మునిరాజా, నాయకులు సంతాపం తెలిపారు.

సుధాలక్ష్మికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగం పరిశోధన విద్యార్థిని ఎస్.సుధాలక్ష్మి కి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కంప్యూటర్ సైన్స్ విభాగం ఆచార్యులు యం.ఉషారాణి మార్గదర్శకం లో "ఏ నావెల్ అండ్ ఎఫిషియెంట్ హైబ్రిడ్ అప్రోచెస్ ఫార్ మల్టీ డాక్యుమెంట్ టెక్స్ట్ సమ్మరైసేషన్ యూజింగ్ డీప్ లర్నింగ్ మోడల్స్" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వెల్లడించారు. ఇందుకుగాను ఆమెకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు తెలిపారు.

'మేత పోరంబోకు' ఆక్రమిస్తే చర్యలు

బాలాయపల్లి : మేత పోరంబోకు భూముల ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దారు అజ్మతుల్లాఖాన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని సిద్ధగుంట గ్రామంలోని మేత పోరంబోకు భూములు ఆక్రమణపై గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఆయన మాట్లాడుతూ గ్రామ సర్వేనెంబర్ 7, 9, 114, 116 లోని భూములు ఆక్రమణపై స్థానికులు ఫిర్యాదు చేశారని, ఆ భూమిని ఎలా ఆక్రమణ చేస్తారని ప్రశ్నించారు. వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న మేత పోరంబోకు భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు పెట్టి వారిని జైలుకు పంపుతామన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, డివిజనల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

వైద్య శిబిరాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని వీయంపల్లి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల వేదికగా శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్, ఎంజీఎం ఆసుపత్రి సంయుక్తంగా ఆదివారం నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జయప్రదం చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కామేష్, చంద్రమౌళీ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తారనీ, అనుభవజ్ఞులైన గుండె, ఎముకలు, చిన్నపిల్లలు, సాధారణ వ్యాధుల విభాగం వైద్యులు శిబిరంలో పాల్గొని వైద్య సేవలందిస్తారని పేర్కొన్నారు. వీఎంపల్లితో పాటు 1వ వార్డు పరిధిలోని ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తిరుమలకుప్పంలో 'ఇదేం ఖర్మ..మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : మండలంలోని తిరుమలకుప్పం, రామసముద్రం పంచాయతీలలో శనివారం ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, మండల ప్రధాన కార్యదర్శి బాలాజీ, సర్పంచ్ బొబ్బిలి, మండల బీసీ సెల్ అధ్యక్షులు మోహన్, ఈశ్వరప్రసాద్, బాలరాజు, శివరాజు, సురేష్, డి.జె.భాస్కర్, రాజశేఖర్, ఆనందయ్య, సుమతి, సతీష్, సుబ్రమణ్యం నాయుడు, కైలాస నాయుడు, హేమంత్, నరేంద్ర, మహేష్, కరుణ, మహేష్, పరశురాం లు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు నిహారిక ఎంపిక

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థిని నిహారిక ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి వెల్లడించారు. జనవరి 3 నుంచి 8వ తేదీ వరకు జరిగిన రెండో జాతీయ స్థాయి కర్లింగ్ ఛాంపియన్ షిప్ లో సిల్వర్ మెడల్ కైవసం చేసుకుని ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కి ఎంపికైనట్లు జమ్ము కాశ్మీర్ స్పోర్ట్స్ కౌన్సిల్ వారు ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో మొట్ట మొదటిసారిగా వింటర్ ఖేలో ఇండియాకి టీటీడీ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని ఎంపిక కావడంపై జేఈవో సదా భార్గవి, డీఈఓ డా. భాస్కర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భువనేశ్వరి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఫిబ్రవరి 10 నుంచి 12వ తేదీ వరకు జరిగే వెస్ట్ జమ్మూ కాశ్మీర్ లోని గుల్ మర్గ్ ప్రాంతంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో రాణించి, గోల్డ్ మెడల్ సాధించాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులుగా సాయికుమార్

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: బీఎన్‌కండ్రిగ ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం స్థానిక తెలుగంగ ఆఫీస్ ఎదురుగా ఎమ్మార్పీఎస్ కమిటీని ఎంపిక చేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులుగా సాయికుమార్, ఉపాధ్యక్షుడిగా మురళీకష్ణ, ప్రధాన కార్యదర్శులుగా నవీన్, కోశాధికారిగా సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తిరుపతి జిల్లా కన్వీనర్ వేలూరు రాజేంద్ర తెలిపారు. కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వాసుదేవరావు, వరదయ్యపాళ్యం మండల ఇన్‌ఛార్జి రాఘవయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ రాగపట్టు రాఘవయ్య, నియోజకవర్గ కో కన్వీనర్ గౌరీ భాస్కర్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులోని శ్మశానం పరిశీలన

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని స్థానిక శ్మశానాన్ని మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎంఎన్ రెడ్డి పరిశీలించారు. జరుగుతున్న రోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులు పరిశీలించారు. అలాగే తాయిమాంబపురం శ్మశాన వాటికలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించి అక్కడ ముళ్ల పొదలను తొలగించాలని సూచించారు.

కల్లుగీత కార్మికులకు అండ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: కల్లుగీత కార్మికులకు వైయస్సార్ ప్రభుత్వం అండగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందని గౌడ సంఘ నియోజకవర్గ స్థాయి నాయకులు గోపి గౌడ్ అన్నారు. నారాయణపురం పంచాయతీలో శనివారం కల్లుగీత కార్మికులతో సమావేశం నిర్వహించారు. కల్లు గీత కార్మికులను గుర్తించిన ఏకైక ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వమే అని అన్నారు. కల్లుగీత కార్మికులపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్‌రెడ్డికి ఉన్న అభిమానానికి ప్రతిఒక్కరూ కతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు.

In the Court of the Additional Senior Civil Judge: Chittoor

O.S.No.206/2015

The Punjab National Bank, Tirupati, Branch, rep. by it's Senior Branch Manager ...Plaintiff

V/s

M/s Sri Sai Balaji Agencies, rep. by it's proprietor, V.Bhaskar Naidu & 4 Others ..Defendants

Notice to Defendant No.5

V.Bhaskar Naidu S/o late V.Munaswamy Naidu, residing at D.No.170, New Balaji Colony, Air bye pass Road, Tirupati, Tirupati District.

Please take Notice that the above suit i.e., O.S.No.206/2015 is posted to 03.02.2023 for your appearance. You are therefore directed by the above said Hon'ble court to attend on 03.02.2023 at 10.30 AM and represent the matter either in person (or) through your advocate. Failing which the matter will be decided exparte.

By Order of the Court

L.MADHUSUDHAN REDDY

Advocate, Tirupati. Cell: 9848175467

IN THE COURT OF THE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TIRUPATI

O.S.No. 500 of 2020

Between:

Canara Bank, Bhavani Nagar Branch rep. by its Senior Manager ...Plaintiff

And

Yerrathota Sunil Kumar and another ...Defendants

SUIT SUMMONS TO DEFENDANT No.1

To

1.Yerrathota Sunil Kumar S/o Y.Rajaiah residing at Door No.7-160, Near Sai Prasanna Medical shop, Santhi Nagar, M.R. Palli, Tirupati Pin: 517 502.

Please take suit summons that the above suit filed by the Plaintiff for recovery of money and the matter is posted to **23-02-2023** for your appearance either in person or through your counsel at about 10.30 a.m. in the above court. In the event of your absence the matter will be decided exparte.

Hearing Date: 23-02-2023

A.SURESH, L.L.M., M.B.A.,

Advocate: Tirupati.

IN THE COURT OF HON'BLE V-ADDITIONAL DISTRICT JUDGE, TIRUPATI.

O.S. No. 35 of 2021

1. J.B. Pattabhi
2. J.P. Suchithra ...Plaintiffs

And

Smt. Kambhampati Udayabhaskara Rathnamamba and 5 Others. ...Defendants

SUIT SUMMONS TO THEDEFENDANTS No. 1 AND 2

To

D-1. Kambhampati Udayabhaskara Rathnamamba W/o. Late. Kanakaiah,Hindu, aged about 82 Years, Residing at Door No.2-100, Banduladoddi Street, Aakiveedu Town, West Godavari District.

D-2. Aathreyapurapu Srinivasa Rao S/o. Aathreyapurapu Kamalakar Rao,Hindu aged about 49 Yrs, residing at Door No.1034, Sivajyothi Nagar, Tirupati Urban, Chittoor District.

Madam/Sir, Please take Notice that the above Case stands posted to 1-2-2023 foryour appearance. Do appear and file your objections at 10:30 A.M. on 1-2-2023 in the above mentioned Court, else, the Case will be decided ex-parte.

Place:Tirupati

Date of Hg. 1-2-2023

K. AJEY KUMAR

Advocate for Plaintiffs

Tirupati, Cell: 9849072772.

IN THE COURT OF HON'BLE V-ADDL DISTRICT JUDGE, TIRUPATI.

I.A. No. 155/2021

O.S. No. 35 of 2021

1. J.B. Pattabhi & another ...Petitioners/Plaintiffs

Vs

Smt. K.Udayabhaskara Rathnamamba and 5 Others. ...Respondents/Defendants

NOTICE TO RESPONDENTS NO 1 AND 2

R1) K.Udayabhaskara Rathnamamba W/o. Late. Kanakaiah, Door No.2-100, Banduladoddi Street, Aakiveedu Town, West Godavari District.

R2) A. Srinivasa Rao S/o. Aathreya purapu Kamalakar Rao, Door No.1034, Sivajyothi Nagar, Tirupati Urban, Chittoor District.

Madam/Sir, Please take Notice that the above Case stands posted to 1-2-2023 for your appearance. Do appear and file your objections at 10:30 A.M. in the above mentioned Court, else, the Case will be decided ex-parte.

Date of Hg. 1-2-2023

K. AJEY KUMAR

Advocate for Petitioners/Plaintiffs

Tirupati,

Cell: 9849072772